బ్యాంకు ఏజెంట్ వద్ద బారులు తీరిన వృద్ధులు, పెన్షన్ కోసం ఆటోల్లో వచ్చి దిగుతున్న వృద్ధులు, ఊతకర్ర సాయంతో నడవలేక నడిచి బ్యాంకుకు వస్తున్న వృద్ధులు, పుత్తూరు ఎస్‌బీఐ వద్ద మండుటెండలో పింఛన్ కోసం క్యూలో నిల్చున్న వృద్ధులు







మా ఉసురు ఊరికే పోదు

- మండుటెండలో పండుటాకుల అవస్థలు
- మేమేం పాపం చేశాం చంద్రబాబు అంటూ అవ్వతాతల శాపనార్థాలు
- మండుటెండల్లో వృద్ధుల బాధలు వర్ణణాతీతం

నగరి: ఐదేళ్లపాటు సూర్యుడు కనిపించక ముందే పెన్షన్ తీసుకున్నవారు నేడు మండుటెండల్లో రోడ్లపై పడ్డారు. ఇబ్బంది పడకుండా ఇంటి వద్దకే పెన్షన్ ఇచ్చి జగనన్న కాపాడిన ముసలి ప్రాణాలు నేడు కాళ్లు చేతులు వణుకుతున్నా ఊత కర్ర సాయంతో నడవలేక నడుస్తూ బ్యాంకులను వెతుక్కుని వెళ్తున్నాయి. ఐదు కిలోమీటర్ల కన్నా దూరంలో బ్యాంకు ఉన్నవారికి ఆటోల్లో బ్యాంకుల వద్దకు చేరుకుంటున్నారు. వచ్చి వెళ్లడానికి ఆటో ఖర్చులు కూడా అదనంగా భరించే పరిస్థితి నెలకొంది. బ్యాంకుల వద్ద గంటల తరబడి పడిగాపులు కాశారు. ఎండలో వారు పడిన బాధలు వర్ణనాతీతం. ఒకేరోజు అందరికీ పింఛన్ ఇవ్వలేం రేపు రండి అంటూ బ్యాంకుల సిబ్బంది పింఛన్‌దారులను వెనక్కు పంపుతున్నారు. మళ్లీ రేపు రావాలంటే మాట వృద్ధుల పాలిట గుదిబండలా పడుతోంది. ఈ వయసులో తమకు ఈ కష్టాలు ఏంటని బాధ పడే వారు చంద్రబాబుకు శాపనార్థాలు పెడుతున్నారు.



ఏకాంబరకుప్పం బ్యాంకు వద్ద వేచి ఉన్న వృద్ధులు

మా ఉసురు తగులుతుంది..



వయోవృద్ధాప్యంలో ఇంత కష్టాల పాలు చేస్తున్న చంద్రబాబుకు మా ఉసురు తగులుతుంది. మా కష్టాలకు తప్పక అతను శిక్ష అనుభవిస్తాడు. ఇంటివద్ద హాయిగా పెన్షన్ తీసుకునే మమ్మల్ని ఎండలో రోడ్లపై తిప్పడం న్యాయమా? మేము అంతటి నేరం ఏం చేశాం ? గత నెల సచివాలయంలో ఇచ్చారు. ఈసారి బ్యాంకు ఖాతాకు అన్నారు. నాకు బ్యాంకు ఖాతా లేదు. మళ్లీ సచివాలయానికి వచ్చాను. ఎండలో సుమారు కిలోమీటరు దూరం నడిచివచ్చి వెళ్లాలంటే ఈ వయసులో ఎలా సాధ్యం అవుతుంది ?

–బోడియమ్మ, ముడిపల్లి ఎస్టీకాలనీ

రేపు రమ్మంటున్నారు..



ఇంటి వద్దే వలంటీర్ పెన్షన్ డబ్బులు ఇస్తే మా అవసరాలకు దాన్ని వాడుకునేవాళ్లం. మాకు నేడు పెన్షన్ తీసుకోవాలంటే ఇంత కష్టపడాలా అనేలా పరిస్థితి తయారైంది. నేను ఉండేది తెరణి గ్రామంలో.. బ్యాంకు ఉండేది ఏకాంబరకుప్పంలో. అక్కడి నుంచి ఇక్కడకు వచ్చి పెన్షన్ తీసుకోవాలి. ఇక్కడకు వస్తే పెన్షన్ తీసుకునే వారితో బ్యాంకు నిండిపోయింది. ఇన్ని తిప్పలు పెట్టిన బాబుకు తప్పక సమాధానం చెబుతాం.

–మీరమ్మ, తెరణి

కళ్లు తిరుగుతుంటే వెళ్లిపోతున్నా..



ఉదయమే ఏకాంబరకుప్పం బ్యాంకు వద్దకు వచ్చా అక్కడ లోపలకు వెళ్లడానికి కూడా దారిలేకుంటే బ్యాంకు ఏజెంట్ వద్ద డబ్బులు ఇస్తారంటే సబ్‌స్టేషన్ వద్దకు వచ్చా ఎండలో అక్కడకు, ఇక్కడకు తిరిగే సరికి కళ్లుచుడుతోంది. రేపు వచ్చి తీసుకుంటామని తిరిగి వెళ్లిపోతున్నా. రెండు నెలల కిందట వరకు మా గడప వద్దకు కష్టాలు రాకుండా జగన్ కాపుకాశాడు. ఎన్నికలు వచ్చేసరికి పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా చంద్రబాబు మాపై కక్ష తీర్చుకుంటున్నారు. వృద్ధులే ఆయనకు బుద్ధి చెబుతారు.

–వి.మునిరత్నం రెడ్డి, ఒరుగంటాపురం

ఇబ్బందులు పెట్టి రూ.4 వేలు ఇస్తాడంట



అమ్మకు అన్నం పెట్టలేని వాడు పిన్నికి బంగారుగాజులు ఇస్తాడంట అని మహానేత వైఎస్సార్ చంద్రబాబును ఉద్దేశించి అనేవారు. నేటి పరిస్థితి అలాగే ఉంది. రూ.2 వేలు ఇచ్చే పెన్షన్‌ను తీసుకోవడానికి ఎండల్లో తిప్పించి నానా యాతనలకు గురిచేసిన చంద్రబాబు అధికారంలోకి వస్తే రూ.4 వేలు పెన్షన్ ఇస్తాననడం మాకు వైఎస్సార్ మాటలనే గుర్తుకు తెస్తోంది. మరో నెల ఈ బాధపడాలని ఆలోచిస్తే భయమేస్తోంది. ఆపై మాకు ఇంటివద్దకే పెన్షన్ వస్తుంది.

–మునెమ్మ, ముడిపల్లి ఎస్టీ కాలనీ

ఎందుకు మాకీ కష్టాలు?



ఆ క్యూలో నిల్చోలేక ఇలా కూలబడ్డాను. గొంతు ఎండిపోతోంది. ముందు కాసింత నీళ్లు ఇప్పించగలవా బాబూ. ఇంతకీ ఎందుకీ కష్టాలు మాకు? లక్షణంగా ఇంటి దగ్గరే పింఛను తీసుకునేదాన్ని. పోయిన నెలా సచివాలయం చుట్టూ తిరిగాను. ఈనెల బ్యాంకుల చుట్టూ తిరగాల్నా ? ఈ వయసులో మమ్మల్ని ఇబ్బంది పెట్టి ఎవరు ఏమి సాధిస్తారు? ఆ చంద్రబాబుకు అధికారం కావాలంటే అందరికీ మంచి చేయాలి కానీ, ఇలా ముసలోళ్లను ఇబ్బంది పెట్టడం మంచిది కాదు. ఆ ఎన్నికలు ఏవో త్వరగా అయిపోయి, ఆ జగనయ్య మళ్లీ గెలవాలి! మాకు ఈ కష్టాలు తీరాలి అంతే.

–భాగ్యమ్మ, శివసాయి నగర్, పుత్తూరు

– నా పరిస్థితి ఏంటి !



నాకు 78 ఏళ్లు, కాళ్లు సరిగా లేవు. ఇంటికే పరిమితమైన నాకు, ఇన్నాళ్లు ఇంటి వద్దకే పింఛన్ తెచ్చి ఇచ్చేవారు. ఇప్పుడు బ్యాంకు ద్వారా పింఛన్ ఇస్తున్నట్లు చెప్పారు. కదల్లేని నేను ఆటో ఎక్కి బ్యాంకుకు చేరుకున్నా. ఇక్కడ నాలాంటి వారు ఎంతోమంది ఉన్నారు. అధికారం కోసం మాలాంటి అభాగ్యులపై చంద్రబాబుకు కక్షసాధింపు ఎందుకు ?

–నిర్మలమ్మ, లబ్ధిదారురాలు,
కొమరగుంట వీధి, కార్వేటినగరం

మా ఉసురు తగలకుండా పోదు



ఈ ప్రభుత్వంలో మాకు తెల్లారేసరికి నిద్రలేపి పింఛన్ ఇచ్చారు. కరోనా కష్టకాలంలో కూడా వలంటీర్లు మాకు అండగా ఉన్నారు. ఇప్పుడు ఎన్నికల వల్ల కోర్టుకెళ్లి పింఛన్‌ను బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా చేసి మమ్మల్ని ఇబ్బందులు పెడుతున్న చంద్రబాబుకు మా ఉసురు తగలకుండా పోదు.

–మస్తాన్‌బీ, లబ్ధిదారులు, కార్వేటినగరం

ఎవరి సాయంతో వెళ్లాలి..!



నేను మానసిక దివ్యాంగుడు. కాళ్లు చేతులు సచ్చుపడిపోయాయి. జగనన్న ప్రతి నెలా ఇంటి వద్దకే పింఛన్ అందిస్తూ వచ్చారు. ఇప్పుడు ఎన్నికలను అడ్డుపెట్టుకుని వలంటీర్లను తొలగించి నాలాంటి వాళ్ల పింఛను తీసుకోకుండా చేసిన చంద్రబాబుకు మా గోడు తప్పదు.

–శేఖర్, దివ్యాంగుడు,
పెద్దతయ్యూరు, శ్రీరంగరాజపురం

మా శాపం తప్పదు



మాలాంటి వృద్ధులపై కక్ష సాధింపు కోసం బ్యాంకుల వద్దకు తిప్పుకుంటున్న చంద్రబాబుకు, నిమ్మగడ్డ రమేష్‌కు శాపం తప్పదు. నాశనమై పోతారు. జగన్‌మోహన్‌రెడ్డి ఇంటికే తెచ్చి ఇస్తున్న పింఛను, ఓర్వలేక వయసు మళ్లిన మాపై కక్ష సాధించడం మంచిది కాదు. ఇన్ని ఇబ్బందులు పెడుతున్న వీరు మా గోడు పోసుకుని పోతారు.

–మోహన, లబ్ధిదారురాలు, బీసీ కాలనీ, కార్వేటినగరం

ప్రజలను ఏమార్చడమే బాబు నైజం

- వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ నేతలు
- మంత్రి ఆర్కేరోజా



పాదిరిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మంత్రి రోజా, పార్టీలో చేరిన నేతలతో మంత్రి ఆర్‌కే రోజా

నగరి: మండలంలోని దామరపాకం టీడీపీ వార్డు మెంబర్ పాండియన్, టీడీపీ నేతలు వైఎన్ కండ్రిగకు చెందిన గంగయ్య, కల్యాణయ్య కండ్రిగ చిరంజీవి, అలపాకం కండ్రిగ ధనుంజయ్, శంకరయ్య, శ్రీను వీరితో పాటు, స్థానిక యువకులు, మహిళలు భారీ ఎత్తున వైఎస్సార్‌సీపీలో చేరారు. గురువారం మంత్రి నివాస కార్యాలయంలో మంత్రి రోజా సమక్షంలో వారు పార్టీలో చేరారు. మంత్రి కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెప్పిన ప్రతి హామీని నెరవేర్చి పేద ప్రజల విశ్వాసాన్ని పొందిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి 2024 మేనిఫెస్టోలో చేయగలిగిన హామీలే ఇవ్వాలని నిజాయితీగా నడుచుకుంటున్నారని చెప్పారు. అయితే గతంలో 600 హామీలు ఇచ్చి ప్రజలను ఏమార్చిన చంద్రబాబు నాయుడు మరో పెద్ద బూటకపు మేనిఫెస్టోతో మళ్లీ ప్రజలు ఏమార్చడానికి ప్రయత్నించడం తమకు నచ్చలేదన్నారు. ప్రజలు ప్రతిసారి మోసపోవడానికి సిద్ధంగా ఉండరన్నారు. విశ్వసనీయతకు చోటు లేని పార్టీలో ఉండదలచుకోలేదని అందుకే ప్రజలకు జవాబుదారీగా ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నానని చెప్పారు. మంత్రి ఆర్కేరోజా విజయంలో తాము పాత్రధారులు అవుతామన్నారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచి చేశామని ధైర్యంగా చెబుతున్నాం

నిండ్ర : ఎన్నికల్లో గెలుపు వైఎస్సార్‌సీపీదే అని మంత్రి ఆర్కేరోజా ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని పాదిరి గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆమెకు స్థానికులు అభిమాన పందిరి పరిచారు. గడప గడపకు హారతులు పట్టి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు జవాబుదారీగా ఉన్న ప్రభుత్వం తమదే అన్నారు. చంద్రబాబు ఎన్ని అస్త్రాలు ప్రదర్శించినా అవన్నీ ఎన్నికల బరిలో తేలిపోయాయన్నారు. ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుపై నొక్కి వైఎస్సార్‌సీపీకి అనూహ్యవిజయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దీప, వైస్ ఎంపీపీ శుభ, శ్యాంలాల్, ఎంపీటీసీలు రమ్య, విజేష్, సర్పంచ్ సూర్య, కోఆప్షన్ సభ్యులు అనిల్, సింగిల్‌విండో చైర్మన్ మునికృష్ణరెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ వీరయ్య, మండల కన్వీనర్ వేణురాజు, సచివాలయ కన్వీనర్ బాబురెడ్డి, నాయకులు దామోదరం, దశరథ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వండి


ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి

వెదురుకుప్పం: బడుగు, బలహీన వర్గాల బంగారు భవితకు బాటలు వేయాలంటే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి కృపాలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని యనమలమంద, ఎస్సీ కాలనీ, దిగువ పల్లాలు, ఎగువ పల్లాలు, వైఎస్సార్ ఎస్టీ కాలనీ, ఆళ్లమడుగు, ఎస్సీ కాలనీ, బుచ్చిరెడ్డి కండ్రిగ, నాగార్జున కాలనీలో ఎన్నికల ప్రచారం చేశారు. కరపత్రాలు పంచి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా పేదల తలరాతలు మార్చిన ఏకైక సీఎం జగనన్నే అన్నారు. సీఎం జగనన్న విద్యావ్యవస్థలో సమూల మార్పులతో ఉన్నతవిద్యకు ఊతమిచ్చి కార్పొరేట్ స్థాయిలో విద్యారంగాన్ని తీర్చిదిద్దారని తెలిపారు.

పండుటాకుల ఉసురు తగులుతుంది..

వయసు మీద పడి అవస్థలు పడుతున్న వృద్ధులకు సీఎం జగనన్న అండగా నిలిచి ప్రతి నెలా ఒకటో తేదీనే వలంటీర్ల ద్వారా పింఛన్ అందించేలా చేశారని తెలిపారు. కానీ చంద్రబాబు తన కుట్రలతో వలంటీర్ల సేవలను నిలిపివేయించి అభాగ్యులకు శాపంగా మారినట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆమెకు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో గజమాల వేసి పూల వర్షం కురిపించారు. మహిళలు స్టెప్పులు వేసి అదరగొట్టారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పద్మనాభరెడ్డి, ఉపాధ్యక్షుడు రామయ్య, జెడ్పీటీసీ సుకుమార్, రాష్ట్ర కార్యదర్శి ధనుంజయరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బండి హేమసుందర్‌రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, సింగిల్‌విండో చైర్మన్ లోకనాథరెడ్డి, మాజీ ఎంపీపీలు అరుణ, పురుషోత్తం, ఎంపీటీసీలు రమణమ్మ, భాస్కర్, కో–ఆప్షన్ సభ్యుడు వెంకటేశ్, సర్పంచ్‌లు భారతి, గోవిందయ్య, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ నారాయణరెడ్డి, నాయకులు మునిరత్నంరెడ్డి, రోశిరెడ్డి, ధనుంజయరెడ్డి, గోవిందన్, పెద్దిరెడ్డి, రామచంద్రారెడ్డి, చిన్నబ్బరెడ్డి, శివాజీ, భీమశంకర్ రెడ్డి, దేవరాజారెడ్డి, దామోదరరెడ్డి, విజయశేఖర్ రెడ్డి, పురంధర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

రోజాను గెలిపించండి

పుత్తూరు: మన ఇంటి ఆడపడుచు ఆర్కే రోజాను మరోమారు గెలిపించుకుందామని వైఎస్సార్‌సీపీ నేత వై.కుమారస్వామిరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పుత్తూరు మున్సిపాలిటీ 5వ వార్డులోని గణపతినగర్, చౌటూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు కుమారస్వామిరెడ్డిని గజమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇంటింటికీ తిరుగుతూ పుత్తూరులో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, రోజాను మరోమారు గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏ.హరి, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కె.భాస్కర్‌రెడ్డి, బూత్ కమిటీ కన్వీనర్ శివారెడ్డి, నాయకులు వెంకటేశులు, విజయ్‌రెడ్డి, వెంకటేశు, జయరామిరెడ్డి, లారీమోహన్, మనోహర్ రెడ్డి, శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కుమారస్వామిరెడ్డిని గజమాలతో సన్మానిస్తున్న చౌటూరు ప్రజలు

Format C-1

(for candidate to publish in Newspapers,TV)

DECLARATION ABOUT CRIMINAL CASES

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil)No. 536 of 2011 (PublicInterest Foundation &Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **K Krupalakshmi W/o A.V.Anil Kumar**
Name of political party : **Yuvajana Sramika Rythu Congress Party**
(Independent candidates should write "Independent" here)
Name of Election: **Election for member of legislative Assembly of A.P.2024**
* Name of Constituency : **171-Gangadhara Nellore(SC)**

I, **K.Krupalakshmi** (name of candidate), a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:

Sl. No	Pending criminal cases				Details about cases of conviction for criminal offences	
	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed
1	Addl Junior Civil Judge Court Puttur.	FIR:41/2024 14-04-2024	In FIR Stage Charge sheet not filed	FIR No:41/2024 Of Karvetinagaram police station chittoor.341,290,188 r/w 34 IPC on 14-04-2024 the Police alleged that the candidate and others joined unlawful assembly and wrongful Restraint and dis obedience to order duly promulgated by public servant by violating the model code of conduct of Election commission of India.	NIL	NIL

Sd/- K Krupalakshmi

క్లుప్తంగా

బూత్ కన్వీనర్లే విజయ సారథులు

శ్రీరంగరాజపురం: బూత్ కన్వీనర్లు, గృహసారథులే వైఎస్సార్‌సీపీ విజయ సారథులు అని మండల కన్వీనర్ మణి అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం బూత్ కన్వీనర్లు, గృహ సారథులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ మణి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో బూత్ కన్వీనర్, గృహ సారథులు గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిని జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ జరిగిన మంచిని వివరించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణప్రసాద్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పిడుగు పడి ఆవు మృతి

పెనుమూరు(కార్వేటినగరం): మండలంలోని తాటిమాకులపల్లె పంచాయతీ విడిదిపల్లె ఎన్టీఆర్ కాలనీలో గురువారం సాయంత్రం కురిసిన గాలివానకు పిడుగు పడి రైతు బి.ఆదెమ్మకు చెందిన ఆవు పిడిగు పడి మృతి చెందింది. సుమారు రూ.60 వేలు నష్ట పోయినట్లు బాధితురాలు వాపోయింది.

గాలీవాన బీభత్సం

పెనుమూరు(కార్వేటినగరం): మండలంలోని రామకృష్ణాపురం, చింతపెంట, ఉగ్రాణంపల్లె, చిప్పారపల్లె, కామచిన్నయ్య ప్రాంతాల్లో గురువారం సాయంత్రం గాలివాన భీభత్సం సృష్టించింది. మామిడితోటల్లో కాయలు 4 టన్నుల వరకు రాలిపోయాయి. అలాగే పలు గ్రామాల్లో 15 ఎకరాల్లో కోత దశలో ఉన్న వరి పంట చెల్లాచెదురుగా పడిపోయింది. బంతిపూల పంటలు దెబ్బతిన్నాయి. అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

30 మద్యం బాటిళ్లు స్వాధీనం

పుత్తూరు: స్థానిక గేటు పుత్తూరులోని క్యాబిన్ సర్కిల్ వద్ద గురువారం ఓ వ్యక్తిని అరెస్టు చేసి, మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వై.ఉరుకుందమ్మ తెలిపారు. పుత్తూరు పట్టణానికి చెందిన పాండియన్(51)ను అరెస్టు చేసి అతని వద్ద నుంచి 30 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ వారు నిర్వహించిన దాడుల్లో నారాయణవనం మండలం వెత్తలతడుకు చెరువు కట్ట వద్ద హేమకుమార్(44)ను అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 11 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి చర్యల నిమిత్తం స్థానిక ఎస్ఈబీ అధికారులకు అప్పగించారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయం


ప్రచారం చేస్తున్న సెల్వమణి

నగరి: ఈ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యమని మంత్రి భర్త, రాయలసీమ వీవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్కే సెల్వమణి అన్నారు. గురువారం ఆయన మున్సిపల్ పరిధిలోని నెత్తం కండ్రిగలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి మంత్రి రోజాకు హ్యాట్రిక్ విజయం అందించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమేష్‌రెడ్డి, దేవరాజులు, మాజీ ఎంపీటీసీ ధనపాల్ రెడ్డి, ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కృష్ణమూర్తి, శశికళ పాల్గొన్నారు.

పుత్తూరులో..

పుత్తూరు: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాలని మంత్రి రోజా కుటుంబ సభ్యులు లక్ష్మి, లావణ్య తెలిపారు. గురువారం మున్సిపాలిటీ 10వ వార్డులోని గోవిందపాళెం, కామరాజునగర్, చర్చి కాంపౌండ్‌లో మంత్రి రోజాను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు శంకర్, జయప్రకాష్, కౌన్సిలర్లు కుప్పమ్మ, రాధ, జయలక్ష్మి, హేమలత, షకీలా తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేరుస్తాం


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న రాకేష్‌రెడ్డి

నగరి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని ఆ పార్టీ నగరి ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని తడుకు పేట, బీరకుప్పం, నాగరాజుకుప్పం, ఓజీ కుప్పం, కృష్ణాపురం, కావేటిపురం, కృష్ణరామాపురం, బుగ్గ అగ్రహారం, మునుగమాకుల కొత్తూరు, వేలావడి ప్రాంతాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ప్రజలకు అండగా జగనన్న


ప్రచారం చేస్తున్న ప్రతిభాగాంధీ

కార్వేటినగరం: తన సోదరి కృపాలక్ష్మిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రతిభా గాంధీ అన్నారు. గురువారం ఆమె మండల పరిధిలోని గాజంకి పంచాయతీలో ఎంపీపీ లత, సర్పంచ్ హరోహరరెడ్డి, ఎంపీటీసీ రాధికారెడ్డితో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కృపాలక్ష్మిని మీ బిడ్డగా ఆదరించి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ, మండల కన్వీనర్ శేఖర్‌రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.